
# అభివృద్ధికి అండగా నిలవాలి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో సామాన్యులకు మేలు
- దళితుల ఆర్థికాభివృద్ధికే 'దళిత బంధు'
- ప్రగతిని ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వాలి
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- దళితవాడలో ఇంటింటి ప్రచారం చేసిన మంత్రి
- బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన దళితవాడ మహిళలు

వనపర్తి, నవంబర్ 4 : సామాన్యులకు మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మారెమ్మకుంట నుంచి గాంధీనగర్ వరకు శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్‌తో కలిసి మంత్రి ఇంటింటి ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా ప్రయాణిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆసరా పింఛన్ కాక అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3 వేలను అందించనున్నారని తెలిపారు. అలాగే వచ్చే ఏడాది మే నుంచి పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలన్నీ ఓట్ల కోసమే దళితులను వాడుకున్నారని, వారి బాగోగుల కోసం ఆలోచించిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో ప్రస్తుతం ఈ పథకం కింద లబ్ధిదారులు సొంత ఉపాధిని ఏర్పాటు చేసుకొ ని సగౌరవంగా జీవిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎవరూ చేయలేని విధంగా అభివృద్ధి చేసిన తనను ఆశీర్వదించి, మరోసారి గెలిపించాలని కోరారు. రైతుబీమా, రైతు బంధు, వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌తో వ్యవసాయాని పండుగగా మారిందని, పంట దిగుబడులు పెరిగాయన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారానికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రం, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కొనసాగాలంటే మళ్లీ కేసీఆరే రావాలన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటేసీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. దళితవాడలో గుడిలోని అమ్మ వారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దళిత వాడలోని మహిళలు పెద్ద ఎత్తున మంత్రికి స్వాగ తం పలికి తామందరం బీఆర్ఎస్‌కే మద్దతుగా ఉంటామని తెలిపారు. ప్రచారం లో పట్టణ ఎన్నికల సమన్వయకర్త అరుణ్‌ప్రకాశ్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ విజయ్‌కుమార్, కౌన్సిలర్లు సత్యమ్మ, శరవంద, బండారుకృష్ణ, పాకనాటి కృష్ణ, పుట్టపాకుల మహేశ్, కంచెరవి, మీడియా సెల్ శ్యామ్, అశోక్, నాయకులు పరంజ్యోతి, గంధం విజయ్, మంద రాము, కృష్ణయాదవ్, రహీం, తిరుమల్, గులాం ఖాదర్, బాలరాజు, మురళీ, శ్రీను, ఉస్మాన్, మునీకుమార్, గౌస్, కురేషి, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దళిత వాడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి



దళితవాడలోని వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కారుగుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి

### పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి

వనపర్తి టౌన్, నవంబర్ 4 : జిల్లాకేంద్రంలోని వెంగళ్‌రావు కాలనీలో నివాసముంటున్న పెద్దమందడి ఎంఈవో జయశంకర్ సతీమణి జయమ్మ శనావారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సంతాపాన్ని, వ్యక్తం చేశారు. ఆయనతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ మంజుల గోపాల్, కౌన్సిలర్ పుట్టపాకల మహేశ్, వనపర్తి ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, శివ, చీర్ల విష్ణుసాగర్, ఇతర ఉపాధ్యాయ సంఘం నేతలు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌నుమ రోసారిఆ శీర్వదించండి

- మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేసుకుందాం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- అభివృద్ధి చేసే నాయకుడిని మరువొద్దు
- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు
- గులాబీ పార్టీలో భారీగా చేరిన వివిధ పార్టీల నాయకులు

కొల్లాపూర్, నవంబర్ 4 : మీ ఇంటి పెద్దకొడు కు సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి మూడోసారి సీఎంను చేసుకుందామని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కొల్లాపూర్ మం డలం సింగవట్నంలో ఎమ్మెల్యే బీరం వ్యవసాయ క్షేత్రంలో శనివారం కాంగ్రె స్, టీడీపీ, జగదీశ్వర్‌రావు వర్గీయులు నియోజకవర్గంలోని చిన్నంబావి, వీపన గండ్ల, పాన్‌గల్ మండలాల్లోని 1500 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీ రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాశ్‌రావు, గౌరారం వెంకట్‌రెడ్డి, ధారాసింగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీకండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ నాయకుడు ధారాసింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ గాయిగాయి గత్తర చేసే కాంగ్రెసోళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కర్ణాటక మోడల్ అంటూ తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు చెప్పే బూటకపు వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచి అధికారం చేపట్టిన కూడా ఆ పార్టీ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు అతిగతీలేకుండా పోయిందని ఆరోపించారు. అక్కడ రోజుకు 7గంటల కరెంట్ కూడా అందించలేమని ఆరాష్ట్ర మంత్రే స్వయంగా ప్రకటన చేశాడంటే అక్కడ రైతులు పడుతున్న కష్టాలు అంతా ఇంతాకావన్నారు. మీరు మాలాగా కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోయి గోసపడొద్దంటూ కర్ణాటక రైతులు తెలంగాణకు వచ్చి ఇక్కడి ప్రజలను అప్రమత్తం చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే బీరం గుర్తు చేశారు. పంచాయతీరాజ్‌శాఖ మం త్రిగా ఉన్న జూపల్లి నియోజకరవ్గంలో రహదారులను అభివృద్ధి చేయలేని అసమర్థుడని విమర్శించారు. కొల్లాపూర్ ప్రాంత ద్రోహి జూపల్లి అని ఎమ్మెల్యే బీరం మండిపడ్డారు. కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం మీ ఇంటి ముందుకు వస్తారు. ఓట్ల పం డుగ ముగిశాక మనకు కనపడకుండా పోతారని అలాంటి వారిని నమ్మవద్దని, అభివృద్ధి చేసే నాయకులకు అండగా ఉండాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు మాట్లాడుతూ నాడు ఉ మ్మడి జిల్లాలో అభివృద్ధిలో కొల్లాపూర్ వెనుకబాటులో ఉండగా.. నేడు అదే ఉమ్మడి జిల్లాలో అభివృద్ధిలో మేటిగా నిలబడుతుందని, అందుకే మనకు అభివృద్ధి చేసే నాయకుడు బీరంను మీరు మరువొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పార్టీల నుంచి చిన్నంబావి మండలం లో దగడపల్లిలో 72మంది, అయ్యవారిపల్లిలో సాయిలు, కృష్ణయ్య, చిన్న పుల్లయ్యతోపాటు ఐదుగురు, కొప్పునూర్‌లో కాంతారావు, గోవింద్, బెక్కెం నేల బిల్కు, పెద్దబిల్కు గ్రామాల నుంచి 50 మం ది, చిన్నంబావి మండల బీఎస్పీ అధ్యక్షుడు మహేశ్‌బండారి, మియ్యాపూర్ ఉపసర్పంచ్ శివ, పాన్‌గల్ మండలం కదిరెపాడు నుంచి 20మందితో పాటు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీతోపాటు జగదీశ్వరావు వర్గీయులు బీఆర్ఎస్‌లో చేరారు.



ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

## 'నిరంజనుడి' సమక్షంలో చేరికలు

- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీతో వచ్చి చేరిన 300మంది యువకులు
- పెద్దగూడెంతండా, చందాపూర్, రేవల్లి లో కాంగ్రెస్,బీఎస్పీ నుంచి వలసలు

వనపర్తి,నవంబర్ 4 : వనపర్తి పట్టణంలోని రామాలయం, ఆర్టీసీ కాలనీలకు చెందిన నాయకులు, యువకులు శనివారం మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ యువనాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి,వినోద్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 300మందితో ముందుగా జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ ఆలయం నుంచి రామాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ బైక్ ర్యాలీలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాల్లో వేలాది మంది యువకులను బలితీసుకున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో 90 నుంచి 100 సీట్లు సాధించడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ 25రోజులు కష్టపడితే, వచ్చే 5ఏండ్లు మీ కోసం శ్రమిస్తానన్నారు. అలాగే పెద్దగూడెంతండా నేనావత్ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో ఐదుగురు, చందాపూర్ గ్రామానికి చెందిన మద్దిలేటి రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఎస్పీల నుంచి 43మంది, రేవల్లి మండలం గౌరిదేవి పల్లి గ్రామా నికి చెందిన కాల్వ మల్లేశ్, ఎద్దుల రమేశ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన 30మంది నాయకులు ,ఖిల్లాఘణపురం మండలంలోని మానాజీపేట చెందిన 50 కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎంపీటీసీ నాగన్న ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



వనపర్తిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ యువకులు

## సీఎం సభకు భారీగా తరలిరావాలి

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

అమరచింత, నవంబర్ 4 : ఈనెల 6వ తేదీన మక్తల్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ వస్తున్నారని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రజలతో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, బీఆర్ఎస్ మక్తల్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ ఆంజనేయగౌడ్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల రైతు బంధుసమితి అధ్యక్షురాలు చిట్టెం సుచరితరెడ్డి కోరారు. శనివారం బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి పొలం వద్ద నిర్వహించిన సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమానికి చేపట్టిన 450 పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఈసభలో ప్రజలకు వివరిస్తారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజ, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణ, కృష్ణంపల్లి సర్పంచ్ చెన్నమ్మా కురుమన్న, నాగల్‌కడ్మూర్ సర్పంచ్ రాజేశ్వరమ్మ, సింగంపేట సర్పంచ్ విజయలక్ష్మి, చంద్రఘడ్ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, నాగల్‌కడ్మూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్వీ వనపర్తి జిల్లా కో ఆర్డినేటర్ రమేశ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న శాట్ చైర్మన్, మక్తల్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్